సకల వెంకయ్య శ్లోకులో ననువదించె

మేటిమేధావులైన రమేశచంద్ర
దత్తు దాదభాయ్ నౌరోజి ధైర్యధనుల
యర్థశాస్త్ర ప్రవీణుల యఖిలభార
తాపని దాస్యఘోరబంధాలు త్రెంచె

అనుచు వచియింప రంగయ్య హత్తుకొనుట
వాస్తిమున జనసంఖ్య తయారు జేయ
నాజ్ఞనిడినంత బూరించి యధికమైన
శక్తి జూపించె బంటుళ్ళ సన్నుతింప

కరణముసేయు కొండెములగాంచి సహింపక పేదరైతులస
గరుణను మేలుకొల్పి యలగా పొలమంత కపేలకీయగా
దొరలకు జెప్పపై కొను ప్రతున్నపుటాపదలన్ దహించుచున్
నిరతము సేవ జేయుటకు నిబ్బరమున్ జెమరించె ధీమతిని

# యువజనాభివృద్ధికి దేశభాషలే ప్రాముఖ్యము

ఆంజనేయులు వెంకయ్యలాజ్ఞ బొంది
ప్రతిభ విద్యార్థి దశయందె రాజ య
విద్య సాంతంబు బఠియించె విపులంత్రి
శా పుహా నెత్తె నాంధ్రాంగ్ల భాషలందు

ఆంగ్లేయ భూరి రాజ్యాంగ నిర్మాణ వా
ష్టరి దేశదేశాల సంప్రదాయ
నీకుల రాజ్యాంగ నిర్మాణ చరిత మ
హా పూరుషావళి ప్రతాప కథలు

ప్లేటో రిపబ్లిక్కు ప్లూటార్కు రచయిత
చారిత్రములు బిపిన్ చంద్రపాలు
రసవదుపన్యాసరాజి కాంగ్రెసు మహా
ధ్యక్షుల జీవితాధ్యాయచయము

తదితర పురాణ కావ్యశాస్త్రముల నెల్ల
బుద్ధి వైశద్యభావాల బొందుతోడ
రాజయాభిమానంబు రగుల పఱచి
పొల్లుపోకుండ చదివె సంపూర్ణముగను

మక్కువతోడ భారతపు మట్టుల జక్కగ నభ్యసించుటన్
తిక్కన రాజకీయ గుణదృష్టిని నన్నయ శబ్దరాశిలో
నెక్కొను నర్థనైపుణిని నెట్టన నేరిచె నెఱ్ఱనార్య సాం
పెక్కు కవిత్వపుం బడతి కిచ్చెను సంపగి పూలహారముల్

## వేదగ్రంథపఠనము

రామకృష్ణ పరమహంస రామతీర్థ
స్వామి శ్రీ వివేకానంద సాధుజనుల
పావనంపు టుపన్యాస ఫణితి నెల్ల
పరగ పఠియించె నాంధ్రాంగ్ల భాషలందు

ఆర్యసంస్కృతి సంఘసుధార్యాప పాత్ర
దీనజన రక్ష భారతదేశ నీతి
సందర్భదాయార్థ తత్త్వ ప్రసంగరుచులు
ప్రతిఫలించెను వేదాల పఠన వలన

క్రైస్తవ బోధకుండలుపు క్రైస్తవ వేదమహాత్మ్య మాన్యుకీ
నిస్తుల సత్యధర్మముల నీతిని హైందవ వేద ధర్మ ప్రక్
శస్తత గోల్పనిశ్చలత కులపూజ కులాల భేద వి
న్యస్తతయున్ ఫలోక్తుల వైచిత్ర్యప్రస్తుల భక్తి వైభవో
మస్తగ ఋగ్వేదము మంటగ హైందవ తత్వముంచి దా
వాసవ ధర్మమార్గముల వలునెత్తించెను న్యాయమద్ధతో

తనదు క్రైస్తవ పీఠ సుశాంత విభులు
ఘన యహింసా పరిశ్రమ సామ్య పరిశోధ
సమమటంబను సద్వ్రత సమ్మతములు
అనుసరింపను కొనియెను సమలు పట్టు

అంటుట దోషమంచు బహిష్కారము సేయుచు నూరిబైటకుం
గెంటిన మాలమాదిగల పచరిత్రల నుద్ధరింపగా
గటులుగొట్టుడన్ గాలి గాండము పీనులకన్ మంటలై
యుండి కై సగ్రజుల మారిన మూర్ఖత కంతు లేక యే

సంధులం గోరు ద్రవ్యంబు జాలినంత
కర్రిరేగాని సంఘసంస్కరణ విలయ
ధర్మముల బార్పి చర్చింప దలచినపుడు
పంక్తి నూరి ప్రజలు కోపంబు రేప

అరిమను భారతంబును విశేషత నేలు సుమహాత్మ భూమిగా
యుపకృత అగ్రరాజ్య ప్రముఖుల శాసనధర్మ పద్ధతుల్
గరము భజించి తద్వివేకముగా దిరుగాడు మహాత్మకీయులం
దర సమదృష్టి నేయుటకు దార్యనె మార్దవ చిత్తశుద్ధితో

# చంపారన్ పోరాటమువలన ఉత్తేజితుఁడగుట

చలమత్యుంగ దురంత కష్టములతో చాంప్రాను లో నీలితో
టల పోరాటము రేగె హూణుల ముటాటాటోటు బో ద్రోలి వి
ష్టుల సత్యాగ్రహ దీక్షగాంధిముని నాంధుండూర్జిత స్వాంత దీ
ప్తుం తో బూనె పరితాప మేఘ నికరంబుల్ మింటగోరాడగన్

కైర రైతు సంఘంబు సంకీర్తనమున
గాంధి వీరవరుని నాయకత్వము గడి
యించుట బ్రిభుత్వము రిమీషనివ్వనపుడు
ష్టు దలబూని పన్నుల బాధమాన్ప
తీవ్రకృషిసల్పినాడన్న దివ్యహాక్కు
విని మహానంద భాగ్యంబ లనుభవించె

దక్షిణాఫ్రికాలో గాంధి త్యాగమూర్తి
స్నేహమబ్బిన నొకరైతు చెలుని వలన
ప్రజలక్షేమంబు వాంఛించి పడినపాటు
తెల్లబోధింప హృదయంబు పల్లవించి

ప్రాచి వహించి మంత్రికుల ముఖ్యుల మెప్పుల సమ్మతం బతో
మాచవరింపు రైతులకు మాన్పిన పల్లపునీటి కాల్వ గా
ణాచిగ బాఱు శాసన మనంతముగా సవరించి కర్తతో
బూచెనుభావిభద్రముల భోగము సానులు గా గిలింప గా

బ్రహ్మణాధిక్యగౌరవారంభంధలు
తెరల వలెనంచు నస్పృశ్యతామహాగ్ని

శాస్త్రజ్ఞానతరులార్చి సంభ్రమసమాన
భావమువెలార్ప గృషిసల్ప భావ్యమనుచు
వ్యాసము రచించి తొలుదొల్త బ్రచురపఱచె

# వివాహము

పూనిక విద్యో బడియు దొమ్మిది వందల యిర్వదేట స్కూల్
ఫైనలు క్లాసులో మొదటి వాడగ గెల్పుల పూలదండలన్
గానుకలందె దిగ్విజయ కాంతలు వ్రాయు చరిత్రవాణి క
ళ్యాణ సువర్ణ వార్షికముల హాయి జెమర్చెను సంబరాలతో

శాస్త్రమంతరించె గ్రాఫనిర్బగవటు
పరిశుభ్రప్రభాత భావమూరు
తములు పోషించి తనరారు క్రొంజాళ్ళు
వలపు పద్మముకు విలువపూసె

శ్రీరామువంశ గౌరవ విశిష్టత నిస్తుల సౌమనస్య వా
త్సలత సిద్ధశీలము విశాలత జ్ఞానవిశే వాగ నా
లీలలు గల్గు కన్నెను గడించి వివాహము సేయ దీక్షతో
త్తాల ముదంబుతో దలచె దండ్రి కుమారుని మేలుగ రుచిర్గా

బంధువులెందరో వలస వచ్చిన యల్లుగవచ్చి మేలుగా
విందుల నారగించి బులిపించుచు వేనకువేలు కట్నపుం
బొందున బిల్లనిత్తుమని బోధలు సేయుచు బ్రోత్సహించుచున్
డెందము కందళించిరి కడింగిగ రంగయబుద్ధినెన్నుమన్

వెలగా సుజయు ఎచ్చమాంబల తప ప్రాశస్త్యపుణ్యంపుత్రా
తలు దిగ్దేశములందు నిండుకొను ప్రాపంబుల్ గుబాళించి భా
ాలగా ాలు వరాలభారతిని గాశీర్వాద ంవాంతం
బలచే బెండిలిసేయు నాగయ సుదం నీజూపై రంగారుచుక్కా

కపురాాపనసేయు పద్యంచనా కళ్యాణ గానాలకో
నసీయాంచి వాద్యఘ ఎతె న ధాత్రి ప్రయోగాలకో
నవదాత పరిభా ష్యరూపుడగు కన్యాదాత గెంగాస నా
వధర్మంబున బెండ్లి జరసీసల్ గ్రా పూజల్లకో

## కుటుంబ జీవితము

### శ్రీ రంగాగారి ప్రథమసోదరుడు వెంకటప్పయ్యగారు

చుట్టుపిగిలి న జ్ఞానంపు మరలవిప్ప
స్కూలుఫైనలుక్లాసులో శిక్షముగాంచి
అతి ముదంబున వ్యవసాయ మనువుకేసు
పాటు పడినాడు వేంకటప్పయ్యగారు

తిక్కవైననాడు దీనుప్రార్థన
జెత్తించు పేరు శేఖరుండు
నిజము దప్పకిందు నిండుసముద్రము
గష్టకాలమందు గదలకుండ

ద్వితీయ సోదరుండు లక్ష్మినారాయణగారు ఎం ఏ బి యల్
పంపశీతయందు తీర్ణుడై

రాజ్యశాస్త్ర రసహాస్యంబుల
నేరి వాసిగాంచి మెరసినాడు
ఆశ్రయించినట్టి యభ్యాగతులెల్ల రి
సత్కరించినాడు గారవించి

కామికా మునగు క్షీరంబు సుకూర్పు
భోరాడి విజయంబు గొందినాడు
అభ్యాగతులకరి యాత్రయు మొదలించి
జీవనవృత్తి గల్గ జేసినాడు
పేదవిద్యార్థుల ప్రియముగా రావించి
వేతనంబుల సమర్పించినాడు
మాతృదేశక్షేమ మహామకై జైలుకేగి
తపియించి కన్నీరు దనివినాడు

అన్నగారన్న దైవంబన్న మిన్న
భక్తి పుష్పాల బూజించి పరిణతిలోన ని
వర్ణనము సేయ నొప్పెన భద్రమూర్తి
వినయగుణుండు లక్ష్మీనారాయణుండు

## అర్థాంశ

భావము సుప్రశాంతము ప్రవర్తన నిత్యము మంగళంబు పై
తీవిభవంబుజాజుల ప మళసౌవ్యము శోభ మెంకు సం
జీవి సమానమాప్తులను రివరంబు లోసంగు భారతీ
దేవి - బాగా చెవరుదేలరు దేశము పరదేశము సిసన్

ఆంగ్లదేశంబెగి యాంగ్లభాషా మహా
పరిపాటినేర్చిన భాగ్యరాశి
వివిధదేశంబుల విశ్రుతరాజకీ
యరహస్య మెఱిగిన యధికురాలు
నిఖిల విద్యల ధర్మనీతి ప్రకాశికా
వనవీధి విహరించు పలుకు బోడి
ధర్మాజ్ఞ మీరని పావన సౌశీల్య
తూర్యంబులూదెడి దొడ్డతల్లి

కష్టకాలంబులెన్నేని గడుము కొనిన
యనిన మాటలు దప్పనియట్టిమేటి
యతిథి జనముల బూజించు నన్నపూర్ణ
పరమ సౌభాగ్యమేరువు భారతమ్మ

పసుపుం గుంకుమ గాజుపూసలకు భాస్వత్కీర్తి సౌందర్యముం
బెసగల్పించి పవిత్రజీవిత కథావృత్తాంత గంధాక్షత
ప్రసవంబుల్ గుసుమించి శాశ్వత లసద్దక్షిణ్యముం గూర్చెడిన్
సిసరౌతాలిని భక్తి సంప్రభలతో సేవించు నిష్ఠాద్యుతిన్

ఉదయసంధ్యారాణి యొడినిండి తులకించు
రక్తబంధూక సౌరకేల కురిసి
ప్రకృతిసౌందర్యంపుబట్టు పాన్పులగులు-
గారాబు సొబగుల కాన్కలొసగి
సంపంగి క్రొంజిగి చప్పరంబులనాడు
వలపుగాడ్పుల తలంబ్రాల బోసి
హృదయంపు టందాల సదనాన విహరించు
[illegible] పుష్పాడి సొత్తు గత్తకిచ్చి

అప్పుం దెన్గు దనములనారం బోల
కర్తివజ్రాల మండీల క్రీడసలుపు
తెన్మకోనాథు విజయ ప్రతాపభేరి
దిశల శబ్దించు భారతీదేవి దేవి

చిన్నమ్మ పుస్తెలోసరి గొన్నభవ్యహం
ఎక్షేత్రభాగాల విలువ దెల్పి
వీరనాగమచేసియారంబోసన శౌర్య
పరిపక్వగాథల బరువుదూచి
రుద్రమాదేవి నిర్ణిద్ర ప్రభా ధుర్య
రత్నాల హేతిభారమును గొలిచి
మేవాడ రాజ్యలక్ష్మి విశ్రుతప్రాజ్య
జయంకిశీధ్వనిస్థాయి నెతిగి

ఆరిపోయిన స్వాతంత్ర్య మధిగమింప
పంలు రాణిరిశ్రమజేయు భర్త్రవ వ
ఎద్మముం భ . యూజించి భరతదేశ
దాస్యము కి గ్రాణంబువానవిచ్చె

రాజ యు సమరరా్యాన విహరింప
గోరు ఎదుగు వంటి కుజ్జవాంద్ర
కుకుక నెత్తిరేగు న దేశభ వాం
పోతపోయుమింపు యూటపూట

ఆలోచనలో గష్టపు
గాంంబున నీతిబోధ కలుపును దు ఖ

జ్వాలల నార్పను తాలిమి
మాలిమి తో మగని శౌర్యమర్మములందున్

పుష్టిని యింటిలో సిరుల పుట్టల కుప్పల నారబోసి జ
బట్టి వరించి యేలుకొను భర్తృగృహాంబున గీర్తిరాసుల—
దట్టల గొల్లబట్టి ఘనతన్ వనితా జనశీలగాథల—
దిట్టత యూడసేయు గుణదీప్తత భారతి శ్రీ పెంపునన్

## కళాశాలా విద్యాభ్యాసము

ఎమకేంచి యాంగ్లభాషా రహస్య
మెఱుఁగవలెనన్న తలపుతో స్థిరముతోఁ
చెన్నపురి కలకత్తాది శ్రేష్ఠనగర
వైభవంబుల దర్శించి వచ్చె రంగి

పుత్రకుని యభ్యున్నతి కార్య పుష్పవనము
సిద్ధి గావించి దిశలవ్యాపింప జేయు
పట్టుదలతోడ దండ్రి ద్రవ్యంబు గూర్చి
ప్రేమ నంపించె కాలేజి విద్యకొఱకు

స్తవనీయాంచితమై తెలుంగులకు విద్యాకేంద్రమై యొప్పు వై
భవ విజ్ఞానమరీచి వీచికల భాస్వద్దీప్తి గుంభించి వా
స్తవ విఖ్యాతికి మూలమై ప్రతిభ సంధానించు నయ్యూరు కై
వ కాలేజిని జేర్చె విద్యకజవన్ సంతోషభావస్థితిన్

భావి యుగాల బాలకుల బంతులు తన్నొ నాడు శ్రావ్య పుం
స్రోపున గమ్మ కప్పురపు బూజలహారతి సంస్మరింప సం
భావితమైన భావముల పవ్వతరాశిని బ్రద్దలించి క్రొ
త్తాపుల జిందసాగె జరితల్ దలవాల్చి నమస్కరింపగన్

ఎంతటి కష్టకావ్యములకేని పంచిన మాత్రలోన న
వ్యంతరు ధైర్య సంపదల పెల్మిని దిన్మసురార్థ క్షత్రా
సంత విశాల భావముల నవ్యత బోధల కప్పగించి వి
భ్రాంతిని గొల్పు చుండును పరాజయ కాంతరు దోల లొగ్గకే

వ్యక్తులు నక్కలందరు మహాద్భుతమంది స్తుతింప హారణా
శక్తు వెలార్చి [illegible] ధులు సాకెను కేవడిప్రశ్నలన్ మహో
ద్రిక్త [illegible] లిచి తెగ జవాబుకొసంగి క్లానన
దు [illegible] పూజ్యసంప్రశ్నల సున్న తో [illegible] యుప గా ఎన్

కొండలవంటి శాస్త్రముల [illegible]రి పంచును రాజ యబ్రి
హ్మాండ వినూత్న ఘట్టముల మాగతదేశచరిత్ర పారు దో
ర్దండ బలీయ కావ్యముల [illegible]నసూత్రి మెతింగి పండి తా
ఖండలు దై బహూ [illegible]ముల గొవమందె కుశాగ్రబుద్ధితో

# రైతుపత్రికా స్థాపన - ఇంగ్లాండు ప్రయాణము

వ ములపాటి కృషగుణ పంద్యు డు [illegible] [illegible]
గ్రాకుము గ్రామమేని యధికంబగు ద్రవ్యము బొగ్గినెప్పి స్ఫ
గ్రామమునందు [illegible] టి రాజిలజేయ దలచి యొండుకో
నీయుఖ్యున [illegible] సేర్పిరి చక్కని [illegible]

జనకుని వాంఛితార్థము సార్థకరూపము నొంది కర్తతో
దొణించలాడు ప్రాప్తములతోటల సంపగి కమ పూలు పూ
చెను మన రంగనాయకుని నొందిన జ్ఞానము పిచ్చలించు కా
రణమున నాంగ్లవిద్యను మురబ్బిగ నేర్చెను నాక్స్ఫర్డులో

ఆ కాలము ప్యాస్‌పోర్టుల
కై కష్టము కలదుచాల ఆయాసముతో
దూతలు బెట్టిన యత్నము
సాకల్యముగా మొదల జాలకనా పై

చెన్నపురి కార్పొరేషను నంపా ఎరి
జయము బలింపు మేయరు త్యాగరాయ
చెట్టిగారిని దరించి చెప్పుకొనియె
తం మనోత్కృష్ట కార్య గుంభనము నెల్ల

అంచిత దేశభక్తిని నితాంత పరాక్రమ తత్వరాశిని
గాంచి కుతూహల ప్రథల గంధపు గొంతల గారిలంచి హా
ఎంచి మేమకేగుటకు వీలగు నాసతి ప్యాసుపోర్టుని
ప్పించెను రంగనాయకు సఫలపతి కార్యమునద్ధి చెందగ

వెలు గల తులలేని విలువ కందని మేటి
న వస్త్రాల బస్తాలకై
భ త సామ్రాజ్య పౌరుష ఖడ్గాల
నుక్కు పెట్టెల నిండు నుబుక వోన
అతులిత రాజ యూర్థ శాస్త్ర గ్రంథ
సముదయంబును హృదయమున దాచి
ప్రేమాభిమానంబు జెంచిన జనకుని
దీవన క్రొంజాజి పూవులంది

భూమిగోళమందు బుధుల సన్నుతి గాంచి
వలపు లొలుకు నాక్సఫరు నందు
జ్ఞాన భాగ్య మధుర నవ్యత వికసించి
విద్య నభ్యసింప వెడల గోరఁగ

తన్ను గనపార గాంచి తల్లిగారు
సుహాసు నిద్రించి పరమ సమాధి నదికి
వచ్చె గడసారి పూజ లర్పణము సేయ
దలపు బాస గట్టి జేరి తన్నేటిని నిలిచి

పసుపుం గుంకుమ పూలహారతులలో బన్నీరు ప్రోక్షించి వె
క్కసమై పొంగులువారు భక్తిన నమస్కారంబు గావించి సం
తస పున్ భాగ్యమహాభిమానముల సంగానించి దుఃఖాపు మా
నసమున్ బూజలు జేసె కన్నగవ నిండన్ గారు బాష్పాలలో

అంటిన దాస్యశృంఖలముల నారి స్వేచ్ఛ వరింప జేయుటై
గంటలు గొట్టి రే బవలుగా భవనంబున బోరుసల్ప నా
వంటి కుమార వీరక ప్రభావుని గాంచిన నీదు గర్భ మ
న్నింటను ధన్యతాను జననీ తపమేమని చేసికొంటివో

నవమానంబు ముమోరు నన్ను గని యానందైక భావాలలో
జవ రాలించిన నీబుణంబులను దీర్పన్ నోచగా జీవితే
శువ నల్లాడెడి నా వృథాబ్రతుకు భూగోళంబు ధ్యానింప మ
కున్నవ జూపెట్టెదు పూజసేయుటకు సంకోచించు ప్రాల్మాలుమన్

మరణసమాధి యందయిన మానకనన్ను గురించి ప్రేమతో
నిరతము దేవదేవునికి నీ వొనరించిన దివ్యసేవలే

పరిణతమయ్యె నోయన బ్రపంచము మెచ్చిన దివ్య విద్య గో
వరము లభించె నీతపము పండెను శాశ్వతధన్యరాలవే

ప్రకృతి జన్మన నీ గుణభావభరము
హాప కున్నను భావిజన్మమున నైన
తీర్చుకొందును నీ సమాధి దగ్గర
గతిపోచనుగా బట్ట గురువకొంచె

అనుమ కలపోసి తలపోసి మనుపగాన
భక్తి దల్లి సమాధిని ప్రాకి ప్రాకి
పాలుకన్నీటి మున్నీట బ్రొక్కు బుచ్చి
సెలవు గైకొని సాగె వ్యాకులత తోడ

పరదేశంబున మాతృభూమి విజృంభింపన్ గోరి సాగించి చే
రెను మట్టిన్ గొని మూటగట్టుకొని రెండేళ్ళ తండ్రి క్రమ వి
స్తరసంరంభము తోడ బెద్దతలి పాదంబులన్ గనన్ గొల్చి సం
బర మొప్పారగ నాడె విద్యగలుగన్ బ్రహ్మానందభాగ్యస్థితిన్

## ఆంగ్లదేశమున విద్యాభ్యాసము

శ్రీ వెలగపూడి రామకృష్ణ - ఐ. సి. యస్. గారి పరిచయము

వెలగపూడి వంశ్య విద్యా సరస్వ
శాంతి దాంతి దాన చక్రవర్తి
కవుల పట్టుగొమ్మ కళ్యాణమయమూర్తి
ప్రథిత రామకృష్ణ పండితుండు

గారతి రాజ్య శృంగార జయస్తంభ
మాంధ్రి పతాక పుణ్యముల పం
ఆంధ్రాగ్లి భాషా రహస్యార్ధ నిపాత
సర్వదిగంత ప్రిశాంత త్రి
పాశ్చాత్య విజ్ఞాన పరిపక్వములరా
మధుర కవికత్వ సంపదల మూ
అకలిత రాజ య విమయ దుర్గం బ
భ ంత జా ష్టు గొమ్మ

సుధరవాక్కు గు ంచు మ్మోఘుండు
కవుల మందార తరువు నాగముల కప్ప
ఆశ్రిత జనావనం బన కవ్యంత సను ను
వెలగపుడి రామకృష్ణ వివేకధనుడు

కొండలవంటి కార్యముల గుప్పట బట్ట ముజ్వల పరిధ
మండలమున్ వెలార్చి యను మాత్రముగా నటుచేత జూప యు
ద్దండల స్వాగత ప్రసవధామ మును నంది కీర్తి బరి
హ్మాండము లించిన మహా ఘనశాలి చరిత్ర ంగగ—

అలది ంటెల వంటి తక్కువులకావ్య గరి నితే పరా
ల మాధుర్యతరంగ లిగలపై సంపారమ
ధ విజ్ఞాన మహత్వముంగరుచు విద్యానందనోద్యాన
గ వర్తించెని తర్కకోమలాపు సామాన్యాంబె ర్ణింప గల

చెలికాదైరసదిద్ధ కావ్యరచనా రాలు పొంగించి యూం
ధ్రిల వెప్పించి కవీంద్రి నాతతుల కెంకో ప్రేమ నర్పించి దా

తలచేసందిన విక్రమ ప్రభు సమాత్య స్థాన సింహాసనం
ఇల బుచ్చించిన కీర్తిశౌండు నృపుర్ పూజించి స్తోత్రింపగ

చేయెత్తి దానంబు జనునేర్చెనుగాని
పల్లెత్తి లేదని పలుకలేదు
శరణన్న రక్షించి జయమందెనుగాని
క్రోధాగ్ని దృష్టిని గరియలేదు
ఆశ్రయించి వారి కండగూర్చెనుగాని
దయ దప్పవర్తింప దలచలేదు
కను పేదవారలగారవించెనుగాని
ముక్కోపమును రేప నిక్కలేదు

చిరవిత్తగ యాచక శ్రేణి కనలి
తనదు దర్బారు నమల దారనలిన
విను వజెందని డెందంబు విస్ఫురించి
పైని క్రొంబూల పుప్పొడి వానగురియు

తనదాన మహిమంబు ధన గర్వమున మూగ్గ
కరిచ మూర్ఖుల కుండె కత్తి పోటు
తన భాగ్య భోగ విద్యావైభవ స్ఫూర్తి
కను పేదవాండ్రకు కల్పవల్లి
తనకల్మి గంభర వననిధి వీచికా
హస్తాలు నుల కాశ్రయంబు
తనమేల్మి క్రొంజూపు తళుకు మేడలనీడ
గీను బ సుఖయించు దేవభూమి

తన వినూతన ధర్మతత్త్వ ప్రసక్తి
కవిగజంబులు విహరించు కనకసీమ
అతుల కవితాసుధా భాండమందుకొన్న
కీర్తిమయమూర్తి శ్రీరామకృష్ణవిభుఁడు

శర్కరపరిశ్రమల వృద్ధిసన్నుతించి
గండుపేదల రక్షింపఁ గడఁగినాఁడు
పండిపోయిన నేనుఁగ పాఁడిగాఁగ
గురియు ద్రవ్యంబు పేదలు మురిసిపోవ.

చదువుల గద్దియ నెక్కను
విదితముగా నాక్స్ఫర్డు విద్యాలయమున్
చదివెడి రామయ కృష్ణుని
పదిలపు స్నేహంబు రంగ బాపుజి కబ్బెన్.

మంత్రియై సర్వసామ్రాజ్య నిర్వాహక
క్రమ ధర్మముల గూర్చి గఱపు నొకట
దాతయై పేదల దరిలేని బ్రతుకుల
తీరును వివరించి తెలుపు నొకట
తండ్రియై తద్దేశ ధర్మ మర్మంబుల
ప్రీతిమై జెప్పి చర్చించు నొకట
ఒజ్జయై యాంగ్ల భాషోద్యోగ మాధుర్య
శర్కరఁ దినుపించి సాకు నొకట

జ్ఞానసిద్ధికి వలసిన సర్వ ధర్మ
విధుల శ్రద్ధమై ప్రేమ నేర్పించి దేశ

నాయకునిగ వీరునిగ విప్రము నిగను
శీలవంతునిగ దయారు జేయుచుండ

ఆకు సుఘరుడు విశ్వ విద్యాలయాన
దోడు దొరికిరి జ్ఞాన సంధువులు గా
పేరు గాంచెడి శ్రీకృష్ణ వీరభద్రి
యలను మిత్రి బృందారకు లాపులుగను

ఆంధ్రి విజ్ఞాన కోశంబు నా
అర్థశాస్త్ర సర్వస్వ మహార్థ మర
పర్వతంబుల బెకలించి ప్రతిభ గాంచి
విద్య నభ్యసించుచు నుండె బిడుగురితి

ఊడలు సాగిన జ్ఞానపు
టాడంబరమెంతి జూపనట్టి ప్రిస
మూహాపు పి తరగతి
నోడించెను సమ కాలురు బటి లంగ

అటుగొంత కాలంబునకు—

ప్ర 7 దాస్యదవాగ్ని నార్పుటకై పోరాడిన గాంధీజీ
యమహోద్యాపు చండఖండనము విద్యాభ్యాసము జయ ని
ష్ప సమానంబగు కుజ్జీకబురు ముప్పుగ గాంచి యా బున
భ్యాసనంబెంతయు మాని భారతము నాయన్ వచ్చి రుగ్రాగ్ర న్

పదుగురి తోడ రంగయు వివాద నిస్సహనతే నయిన
చదువుమాని కోవమున సాగెను భారత వి జేర ద

హృదయగభీరభావము లరీతి గ్రహించిన రామకృష్ణు డా
పువలను జేసెకారణము పూర్ణముగా వివరించి చెప్పుమన్

గురువుగారిమాట గోరిమన్నించెను
రంగనాయకుండు భంగపడక
భావికీర్తిభాగ్య భద్రాల వరియింప
నవసరంబు జ్ఞాన మనిదలంచి

మరుసటి వర్షమె సీయసు మాన దలంచి మహాభిమాన వి
స్తృతమతి సార్థకమ్ముగ జరితంబుల జక్కనభ్యసింప దు
స్తరతపమైన శక్తులనుజాటి సముద్రసమాను డైన స
ద్గురువరు రామకృష్ణ విభదోహద వాక్కుల జిత్తగించుచున్

ఇతడే దేశమునందునున్న నితడీయే విద్యల నేర్వగా
మతిసారించిన మాతృదేశ విమలామ్నాయంపు టాచార ధీ
రతలన్ మానక కట్టు జుట్టు తెలుగుడ్డన్ రామకృష్ణయ్య పం
డితునిన్ బోలిధరించి వగిలు మరెంతే స్వాభిమానంబుతో

ప్రముఖ డాక్టరుకార్లైలువద్ద గురిగ
చదువుకొన్నాడు సాంఘికశాస్త్రమెల్ల 1922
బ్రిటను ట్రేడ్‌బోరుడుద్యోగ మీయవరు దు
జేజెమాలెల మహామహుల జేరి కొంత
తడవు లండను నగరాన స్థాయి జెందె
స్టాకుబట్లర్ మిసమ్మల సాయమునను

ఆవేసవి కాలంబున వచ్చు ఎడ్యుకేషనల్ ఎసోసియేషన్న
సమ్మేళనాలు Bango లేబరు కీ సెర్చి రిపారుసెంటు సమ్మక్

స్కూలు Sea bo obgh ద్వారా సోషలిస్టులతోను కమ్యూ
నిస్టులతోను పరిచయమేర్పడెను అక్కడనే ఈయనకు దస్తు సోద
రులతోను G D H Coe H N Bas and page A no
Hob on M s w ke n on p o H e oy D Rad o d ల ద్వారా
సోషలిజముయొక్క ముఖ్యసిద్ధాంతములను తెలిసికొనియె

రంగనాయకుప్రభారాశికి రొంగిబెర్రి
యిల్స్ఫర్డు నొకనాడుమాతవు నిటలి
జర్మనీ ఫ్రాన్సాది జనపదంబులకేగి
సహకారరైతుల సంఘ విధుల
సోషలిస్టుల సంఘశోభిత విధ్య క్త
ధర్మాల పద్ధతి మర్మమెఱుగ
క్షేమమంచు వచింప జిత్తగించి తెదాజ్ఞ
నాయూప్రదేశాల కరుగుదెంచి

వివిధ సంఘోద్యమ బల బీతి సరస
వలయును క్షేమ జ్ఞానసంపదల బ్రోవు
జుకొనియు ముదంబున జనివనగర
శ్రేష్ఠతగ్రహాంపనాసతోఁ జేరుకొనియె

ఇట్టి కొంతకాలంబుండి నానాజాతిసమితి ఇంటర్
నేషనల్ లేబరు ఆఫీసువారి కార్యక్రమంబుల జక్కగ
పరిశీలించెను వేసవికాలానంతరంబ మరలి యింగ్లాండు
జేరి ఆక్సుఫర్డు విశ్వవిద్యాలంబున విద్యాభ్యాస కార్యక్రమంబున కు
పక్రమించి లేబరుక్లబ్బుతో నధికసంబంధ మేర్పఱచుకొనుటచే ఇంటు
రు నేషనల్ లేబరుగ్రూపున కీయనను సెక్రెటరిగా నియమించిరి

ప్రొఫెసరు మాక్ గ్రిగార్ he Adoea e of sma hodd ngs J A T R he an hom o Wo ds co om e ops p o H క్లె he cu ho o unemp eymen G D H co e ల యొక్క అధ్వర్యమున వివిదోద్యమములను గురించి యధ్యయనము గావించె. ఇందువలన ఆయన ప్రజానీకమును o gan se యథార్థ స్థితిగతులలో శాస్త్రీయమైన పరిశోధనలను జన వారి న్యాయమైన కోర్కెలను గూడా తెలియ జేయు శక్తి యుక్తులను గలిగియుండెను

వివిధదేశాల కరుడెంచి వివిధ కార్య
గతుల బరికించి వచ్చిన కారణమున
శాస్త్రపద్ధతిగా బ్రజాసంఘములకు
తోడుపడ జొచ్చె జాగృతితో ముదాన

ఆక్స్ఫర్డు విశ్వవిద్యాలయ విద్యాభ్యాసానంతరం :-

పాశ్చాత్య విజ్ఞానప్రసవ భండారంబు
హృదయ జగంబున బదిలపఱచి
నవ్యాతినవ్య విన్యాస సౌజన్యంబు
జంటిగేసెల జిమ్ము జుట్టి జుట్టి
అతులిత రాజ యగ్రంథ సముదాయ
క్లిష్టసమస్యల క్రీర్తిసేసి
మహాతార్థశాస్త్ర సమూహాలి ర్వ ర్వ
భావాల సామగ్రి బండ్లకె క్తి

మరభరంగులకై నను సారగిపోని
వీరధైర్యాద్రి శిఖరాల విఱ్ఱవీగి
ఆక్స్ఫర్డున విజయకళ్యాణమంది
మహిమతో మాతృభూమికి మరలివచ్చె

1923-1927 సంవత్సరములందు మూడు పర్యాయములు యూరపుఖండమున కేగెంచెను ఆఖరదఫా కులపతియగు శ్రీమతి భారతీదేవిగారితో ఇంగ్లాండు దేశమునకు బోయిరి ఏతత్సమయంబున దక్షిణదేశపు దూది పరిశ్రమ - ఆర్థికనిర్మాణమును గురించి The Eeonom e o gan a on o he eo een ndu y పైనొకథీసిస్ నుతయారుజేసి ఆక్స్ఫర్డు విశ్వవిద్యాలయమువారి సమర్పించెను ఆ గ్రంథప్రాశస్త్యమున కాశ్చర్యము జెంది B Le బిరుదంబును ప్రసాదించిరి తదనంతరంబు స్వదేశంబున కరుగుదెంచి వివిధోద్యమంబుల భాగ్గొని ప్రజాసేవ జేయనారంభించెను

# మహాత్మునితో సంబంధము

భారతభూమికి తపము పండిన రీతుల పూలకోటలో
గారణజన్ముడై యుగయుగంబులు మేల్కొని ప్రస్తుతింపగా
గౌరవనీయుడై వెలసె గాంధిమహాత్ముడు హైందవ ప్రజా
ఘోరతమిస్ర దాస్యములగూల్చి స్వతంత్రత గూర్పదీక్షతో

స్వాతంత్ర్యేచ్ఛల వజ్రిదుర్గముల దీక్షాభేరి శబ్దించి ప్ర
జ్ఞా ఘోర నిశాతదీధితుల బ్రస్తావించి ఆమ్రేడిని
ష్ఠాతపాత్రధవరాసులన్ గురియువిశ్వస్తుత్యనిస్తంద్ర ప్ర
ఖ్యాతిన్‌గాంచెను రాజరాజుల పరాక్రాంతి విడంబించుచున్

జేనెడుపాత గట్టుకొని చేనదలింపను చిన్నియూచ పు
ల్లైనను లేని నిస్తుల మహాధికశక్తుల దాండవించి స్వ
ర్గానువిధాన రోసమును గాఱలుదీరిచి భూమిగోళపుం
బ్రాణుల నిద్రబోవిడక బందెములాడెను తా నిగుండో -

భువనంబున్ నగసంచయంబులు నభోభూభాగ తేజో మహా
ర్ణవరాసుల్ దల్లందులయ్యెను కలంతన్ వీనివాగ్ధోరణీ
ఏవిశామ్నాయ విహారయాత్ర ఘటనావేశ ప్రభాధుర్య భై
రవ చర్చాభిఘర ప్రతాప కలనా ప్రాగ్భార విస్ఫారతన్-

తొల్లింటిచట్టల దొలగించి క్రొత్త పో
కడ సమకూర్పను గవిసినాడు
అతిశాంతి సమ్మోహనాస్త్రాల ధారచే
జగమును వణకింప నెగడినాడు
వ్యాజ్యమున్ లేని స్వారాజ్యంబు స్థాపింప
కన్నీటితల పుల బన్నినాడు
అస్పృశ్యతాజాడ్య మంతమొందింపనై
విలపించి పోరాడి గెలిచినాడు

హైందవ మహమ్మదీయ సమైక్యమునకు
కుమిలి సత్యాగ్రహోద్యమ సమరతలము
జపముగావించినాడు విశ్రాంతిలేక
మహితగుణరాశి గాంధి సమ్మానితుండు-

ప్రజల తనములన్న పరమవేదాంతంబు
బంచి దుష్టులనుమన్నించినాడు
స్వాతంత్ర్యమే సర్వజనులకు వలెనన్న
నయశాంతిసమరంబు నడపినాడు
సామరస్య గ్రంథసార రహస్యంబు
దేశదేశాల కందించినాడు-
ధరనహింసాతత్త్వదాంతి సుధాజ్యోతి
పంచఖండాల వెల్గించినాడు

భ్రాంతియుల నెమరాడ్చి వంచెనూతు
వంటుతనమున గృహిణుంము హరిపనాశ్రి
చింతదాలించి విగ్రహమున్వేచ్ఛ నాగ
పాఠవడినాను విశ్రాంతిమాత్రమెఱవి.

రాజ్యలాభ ద్వారముల రాగములతో ద్వేషములతో
మాటలకుప్పలతో మనసుమారవి నిష్ఠ కార్యనిష్ఠతో
కలగాడ్డి గర్జనకోటిని ధ్వనించి చెసి యూ
రాజమునూన్ని నా ప్రజల రాజ్యమూనూరాలంబ రింపగా

ఒకనాడు నరకక్తదించువున కర్కానికి వర్గాన్ని మ
హా ప్రాణ దాత్ర మహంవృత్తినియుం వి స్వతంత్ర ధార్మముల్
మకుట పశ్చాత్తాపాని చివరాన్ని గాంధీమహాత్ముని సేవలన్
ప్రజలిష్ట కీర్తితో గౌరవిపాచ్చి ధనము పవమానముల్

శిష్యని రాశక్తి స్వామ
నీ కృతితో రాజ్యం పమాణముపవన్
మహాత్మ తెలిం కృష్ణ
నా హృదయస్థ ప్రశాంతంకరిం గతుమ—

నాటినుండి

గాంధీముని తోడి సహిమాన రావములు
కవితాంగనాకు, చిత్రదైం టాగోర్ తెలిన్
గాంధీ నాకు, ఇద్దరు కలసి మెలసి
నాకు జాతీయం చేయుమ తాపసి!

# ప్రధానాచార్యత్వము

గవ్వలవంటి బాలకుల గైకొని తేగపు నానల త్రిప్పి
మువ్వపు విద్దెతో మలచి మానసశక్తుల పెంపుకొసవాయ్
చువ్వలవంటి వాండ్రగను శోభిల జేసెడి నీ తపస్సుకుం
గ్రొవ్విరి కాన్కలిత్తు నివిగో గురుదేవ నమస్కరింపుతో-

తాయముబెట్టి తీయనగు తాలిమిమాటల బుజ్జగించి ఆ
ప్యాయము జెంద బిడ్డలను సంచిత ప్రేమనుసాకు తండ్రివై
పాయక విద్యనేర్పు గుణవంద్యుడ విశ్వగురుండు శ్రీయు పా
ధ్యాయుని త్యాగశీలముల కంజలిసేతు ననంతభక్తితో-

అతని యెంగిలికూత లందిన మాలవ్య
విశ్వగురుండునై వినుతి గాంచె
అతని భావాలాపమందిన గోఖలే
భారతదాస్యంబు బాప గల్గె
అతని జ్ఞానజ్యోతులంటిన సారోజి
కాంగ్రెసు స్థాపనా కారు డయ్యె
అతని మేధాశక్తులందుకొనిన తిలక్
రారాజులకు నక్షరాలు నేర్పె

అతని తేజ రణ గోళమందు దిరిగి
గాంధి చంద్రబోస్ రఘుపతి కందుకూరి
భట్టిప్రోల్ దుగ్గిరాలాది ప్రముఖులెల్ల
మహిమ గాంచిరి కీర్తిసామ్రాజ్యమందు-

సంగీత సాహిత్య సామ్రాజ్యసమల
విహరింప నొకని దీవించుచుండు
భౌతికశాస్త్రసంపన్మహో మహామతో
గర్వింపనొకని నాశీర్వదించు
కవిరాజు బిరుదంపు గద్దెలనెక్కించి
యూరేగనొకని నుబ్బూ తలూపు
ఉజ్జీవనముసేయ నుత్తమశిల్ప కా
వ్యరచన కొకని నాయత్తపఱచు

విశ్వకళ్యాణవేదిపై విస్ఫురించు
జ్యోతిగానొక్కరుని తెరి బీతుసేయు
నొక్కనిలోకైక మూర్తిగా నొజుపుబెట్టు
బ్రహ్మదేవుని కలము చిత్రిమ్ముమార్చి

దేశహితంబు గోరవెనుదీయని శక్తిబొందుపర్చి సం
ోసముతోడ బాలకుల నోములపంటను నీరుబోసె యుం
తేసవరించి విద్యగడి దేరినమేటి జనంబు ... వి
శ్వాసశిఖాగ్ని దప్పడగు శాశ్వతకష్ట కరాళగాధలో

బోధించునొకనాడు భూగోళ ముఖ్యాగు
భావాల పటిమను బ్రద్దలించి
దిద్దుచునొకనాడు దివ్యాక్షరంబుల
తేనెతలపుల గాదెలనువిప్పి
ఆడించునొకనాడు హాస్యప్రబంధాలు
వర్షించు నవ్వుల వనములందు
శిక్షించునొకనాడు సిసలైన దేశీయ
సంగ్రామ చరితల సానబెట్టి

శ్రమసహించిన కాంతితో జవిటిబీటి
హృదయభూముల సాల్బట్టి పదనుపఱచి
విత్తు వెవ్వేరుతల పుల వి త్తనముల
తొలకరించిన ప్రేమపాథోధినిం౦..

అతడహర్నిశంబు నదయాత్మ దయార్ద్రితనిం౦ దీన ర
క్షా తపనీయ పద్ధతుల శాంతిమనస్సున సానబట్టు డు
ద్దీప్తి పథంబులందు బయనించెడి మూర్ఖుల నాదరించుమన్
జ్యోతిగ వెల్గుచుండు పరిశోధన జేయును గుట్టుమట్టులన్

వానిసద్గుణంబు వర్ణించి వ్రాయను
ధాతకైన వాని తాతకైన
చేతగాదు వాని జవిత మ ంబు
పూలతోటరీతి పొలయుచుండు

బ్రతుకలేనివాడు బడిపంతులగునన్న
సామ్యమందు వెఱ్ఱివాలగిలము
పంతులయ్య లేని ప్రపంచవైఖరి
గబ్బుము బోలి గానుపించు

తుప్పుస్వామికమిటి కూర్చె నుపాధ్యాయ
సంఘ కష్టవిధుల సాగనంపు
శాసనముల గొన్ని శ్రద్ధమై పాలకుల్
వాని నాదరింప బూనలేదు

మన రంగాబుధు డన్ని దేశముల సమ్యక్ప్రీతి దర్శించి క
ష్మాని పాండిత్యము భావనాపవేమ సంపాదించి విజ్ఞానలం
0

జ నిధానార్ధక రాజ యముల పచ్చయ్యప్పకాలేజి యం
దున బోధింప ప్రధానంరి గొనె నెంతో ప్రజ్ఞ దీపించమిన్

చూచిరి ఎల్లలు ల్లాయున
నాచార్యు నెగాదిగ నితహా వాంములన్
వాచాలత బోధింపగ
నోచినవాడని హసింప నూల్కొను నంతన్

గాలురచి తన్మృత్తి పరిపాటి గ్రహించిపరాకు జెందగా
బాలక నిబ్బరించుకొని జ్ఞానమరంద మహాబ్ధిరాసులన్
జిలిచి విప్పపంచుటకు జవజర్చెను గాలబాలికా
గాలము బొమ్మలై హడలసాగిరి మెచ్చిరిసామ్మొల్లుచున్

విందులుచేసెడువారలు
కొందరు విజ్ఞానమెన్నుకొని యెడివారల్
కొందరు ప్రేమ నుతింపగ
కొందరు మొగ్గరిపెసుఎడి కట్టలుచిజ్జే

ఇమ్ముగ కష్టముం దెలుపునంతటి కావ్యమునైన వెగా
గమ్మ నితేని పాకములగార్చి మజాఖులు కుప్పళించు భా
వమ్ముల పొందు పర్చి పంపాపలు మెచ్చి గ్రహించురీతి పా
ఠమ్ము పచింపఎకొను హుటాహుటిగా రసదిగ్ధచాతురిన్

రసముల మాటుబెట్ట పదరత్నసమూహము సేకరించి సాం
పెన గున పూర్వభావముల నించి యొసంగు మనోజ్ఞ బోధనా
ల్లనత మరందధారల విలాసములాడిన శాలు రెంచకో
నసలగు రాజయ ర్ణ ంహాము ై చెలరేగినన్నిఎన్

కీర్తికి మూలమై విజయకేతనమెత్త నఖండదీక్షతో
వర్తిలువాడవై భరతభామకు ముద్దులపుత్రకుండవై
పూర్తిగ నవ్యభావముల పుష్పొడివీచుచు విశ్వభారతీ
మూర్తియునై బృహస్పతిగ పూజితుడై గడితేర నన్నిటన్

వ్యవసాయంబు పరిశ్రమన్ ఘనతర వ్యాప్త రసౌజ్యమొం
ద విరాజిల్లిన నంత శ్రేయమను సద్ధర్మంబు పాటించి వా
స్తవ సేవాఫలితంబు లచ్చుపడ నిద్రాసౌఖ్యముల్ ద్రోసిపు
చ్చి విశేషంబుగ దాశ్రమించె ప్రజ జేజే లొట్టి శ్లాఘింపగన్

1930 సంవత్సరమున ఢిల్లీ శాసనసభ కభ్యర్థిగా పోటీచేయుట తగదని వారాక్షేపించుటచే ఆచార్యపదవికి రాజీనామా నిచ్చి వెడలిపోయెను

## రాజకీయములు

అలయక పోరు వచ్చెడి భయంకర విప్లవరక్త సంగరం
బులకు దూరంబుగా నిలచి నపూర్వ పరాక్రమమున్ వ్యయించి హూ
ణుల వెడలించి క్రొంగొత్త మార్గము నోచి స్వరాజ్య దీక్షతో
దివురు మనోజ్ఞభావము నొసంగెను భారత రాజ్యమేర్పడగన్

ధీరులజపతిరాయ్ దేశాంతరగతుడై
యమెరికా దేశంబునందునుండి
మాతృదేశ క్షేమ మహిమకై తలపోసి
యాంగ్లభూపుల శత్రువై యడరుచు

ప్రత్యేకకాంగ్రెసు ప్రబల సంస్థను పెం
డెం ఖ్నై గాంధి పండితుని నాయ
కత్వాన కానంద తత్త్వంబు జూపి శాం
తయుత కాంగ్రెస్ ప్రభుత్వంబొకండు

భారత స్థలియందున వార్యగీతు
నూతన విధానముల మీా దనూలుకొలుప
న యు ననియెడి వాంఛల దొలగించి
పగ్గ గదియించి సాధింపమొగ్గినపుడు

కల తలేర్పడె దేశంబు క్షుదశకు
దేబరింప గ బూని పంజాబురాష్ట్ర
మంతదారుణంబైన వాత్యా ప్రకాండ
దోషబడబాగ్ని శిఖలకు దోసలాగ్గె

శిస్తుదమ్మిడియైన జెల్లింపనేరక
యెదురాడి పోరుట చ్ఛగించి
కచ్చేరులందున గ్రమముగ వర్తింప
దలచని పట్టుతో దారసిల్లి
అధికారులను భయమావంతయును లేని
నిర్లక్ష్యభావంబునిగ్గు పఱచి
నమకు గొంపోవు సామానులకునన్సె
గలిగించు వెత్తల దొలగించి

మాటమాటకు బదులాడు మార్గమెఱిగి
గొరతనంబును ఖోద్రోల దుడుకుపడుచు

శాంతిశ్లోంఘన భయద సమరమునకు
పందెమొడను కొల్పడె భారతంబు

ప్రతిఘటించిన వీరి వీరవరుని బట్టి
సైలుబంధించి పశువులుసైత మాగ
ంపనీ కొనసటి యోగిరము నిడుచు
ఘోరతర కష్టముల నొనగూర్చుచుండి

శాపుక పౌరుషోజ్వలిత భారతరాజ్యము రక్తపాతం
జేవురుతోడ యను చిట్టటి దండగించి ం
భావిత రాజ యరణవాదుల కుందల నెక్కించ వే
దవులు లేపోయె సరదారుల కోపము రెచ్చిపోవగ౯

# ఆవేదన

ఏ రీతి హూణభూపు ల
భారతరాజ్యంబు గొనిరి పంతము గో
నే రీతి నరుల గొందెడి
తీరని యోచించి శ్రముల నీకొన సాగెన్

తరుగని దాస్యబంధముల దారొట్టని స్వేచ్ఛ రవంత లేని దు
ర్భరమగు నీచవృత్తులకు గారుషభావము గొల్ల బెట్టి దు
ర్నరణ విచార గర్భ గహ గ్రాణము రాల్చెడి భారత ప్రజా
దరణకు ముత్తదాయక విధం బెవ్వడబ్బునో క్షమ మెప్పుడో

పసుపుం గుంకుమ గాజుపూసలకు నావాసంబునై పొల్పు రూ
పసు లల్లాడగ మోహబంగముల పైపై నాశ జూపింపకే

మనువుల్ భారత రాజ్యల స్వాతంత్ర్యమునకై యర్పించి పోరాడి దీ
మసమున్ గప్పిరి నా సహోదరులు నమ్మ్యా ధైర్య సంతాపము—

కేవల రక్త నిర్ఝరుల క్రీడ యొనర్చి మహాత్ము లెందరో
జీవితగాథ నంతము జేసి స్వాతంత్ర్యతకేరి క్రమ్మాయు దీ
క్షా వివర్తమున్ ముని గి స్వర్గము జేరిరి వారికన్న నా
జీవితమెంత కౌశిక నిషేధ ధనంబుల భోగ చింతనల్

నేనే దేశమునందు పుట్టితినో నేనీ దేశసారంబుతో
నానందము నంది రిగొని బొందన్ నేర్చి సొంపొందితిన్
ఆ నాదేశ నికృష్ట దాస్యలతల న్నాకష్ట కాండంబులన్
నానారీతులుగా శ్రమించి దొలగంగా జేయుటే వ పీసా

కమ్మని పాడిపంటల నిగారముజొబ్బిలు జుంటితేనె పా
నమ్ములు కుప్పతిప్పలుగ నర్తిల సౌఖ్యములోలలాడు దే
శమ్ము విదేశపాలకుల శక్తికి లొంగి నశించి కూటి లో
పమ్మున దేబరించు గతిపట్టెను హేయత తాలసిల్లగన్

వారికన్న నే నెంతటి పాటివాడ
భారతదేశ సంప్రాప్తి కొఱకు
ప్రాణమొసగ బలియైన న్యాయమైన
తప్పులేదు సర్వస్వము ధారవోయ

శ్రీభారతరాజ్యల త్రిగుణవంద్యా పుణ్యభాగీరథీ
ఉల్లాసంబున నాదుశక్తులకు సర్వోత్తేజసౌభాగ్య సం
ఫుల్లత్వంబు ననుగ్రహించి ఫలితంబున్గాంచునందాక ధై
ర్యోల్లాసంబుల బెంపుసేయ గను మా ఉద్రేకమర్పింపుమా

అనుచున్ భక్తినమస్కరించి బలిదై యాప్రాణసంరంభగా
ధను జాత్రించిన వీరవర్యులకు సద్భావంబుతో మ్రొక్కె నే
వసలం బొందిన మహాంగ్రదేవి సమోహా కంబులర్పించి నా
గనుత్యాగంబును మాతృభూమి కొఱకై కేల్మోడ్చి యర్పింపగన్

## జైలు

దేశదరిద్రదాస్యముల త్రుంచి స్వతంత్ర పతాక మెత్తగా
నాసలుజూపు ధీరులకు నెకలి దప్పులుగాని దుఃఖ ని
శ్వాసముగాని లేక చెఱసాల తలంబును స్వైరసర్గ సం
వాసముగా గ్రహింతురు పవిత్రజనులు సమ్మతింబున

బానిసవృత్తి పంజర నిబద్ధ నికృష్ట దురంత దైన్య
ధానికర ప్రతోళికల దాఁగొను త్యాగులు పల్లెవాలపై
గానుకలంది క్రొంబసిడి గద్దెల నెక్కిన మాట నేర్చినన్
మానక యెంత మిందు యజమాని గృహంబా కైలు నమగా

కర్మాగారం లోక విఖ్యాతమూర్తి
గాంధిదేవుని యతులితాఖండ నిశిత
ధర్మము కలించె భారత దండయాత్ర
సాస్వాతంత్ర్య సాధన సమరమునకు

వీరాగ్రేసరు లెందరెందరో మహావేశంబు రూపించి దు
ష్కార ప్రాభవ శాసన ప్రతతుల నారాధింప శంకించుచున్
ఘోరాహోరిగ బోరి పంతమున సర్వోద్రేక సంరంభము
న్కారాగారమునందు దైన్యగుణ సంకాశ ప్రమోదంబునన్

రాజ్యకాంక్షా దీక్ష పూజ్య ప్రపత్తిచే
బలుమార్లు చెఱసాల బంధియయ్యె
గాంధి నెహ్రూల రీతి ఘనకావ్య రచనంబు
గావించియుండె నఖండ దీక్ష
భరతజాత్యభివృద్ధికొరకు ప్రకాశికల్
సృష్టించె జ్ఞానవాసితము నెఱప
రైతురాజుల క్లిష్టప్రశ్నల దొలగించు
బహుకంబు లెన్నియో వ్రాదుకొలిప

జైలునందున్న పూవులసెజ్జ నున్న
దేశమంగళ ప్రాప్తి సందీప్తకోటుకు
నిత్యమాలోచనము సేయునేత యవుర
వీనిబోలిన దేశాభిమాని గలడె

# కర్షకమూర్తి

దొరలు నృపాలశేఖరులు ధూర్తులు వీరులు భూమి నూయపై
మరల జనించి రాజ్యముల మానుగ నేలగ వచ్చు గాని మ
న్కరతర రక్తముం గురియు కర్షకరాజ్యము మాయమైనచో
దొరుకవు భోగసంపదలు దూగును దేశము లేమి బాధతో

అడవి పక్షుల కెల్ల నాహార మెవ్వాని
కరుణారసంబున దొరుకుచుండు
నల్లజీమల దండు మల్లాడ నెవ్వాని
చెమ్మటల్ సాయంబు జేయుచుండు

సర్వ సస్యం సహా చక్రంబు నెవ్వాఁడు
పృగ్గోళవీథుల దిరుగుచుండు
ఆశ్రయించినవారి కమృతము లవ్వాఁడు
ప్రేమమేఘంబు వర్షించుచుండు
కల్పతరువు చింతామణి కామధేను
వులుగ నెవ్వాఁడు హస్తాలు తొలరించు
అర్థిజనముల జరి సాయంబు నయు
సతము రైతు రాజుడు వృక్షముల పంట

భారతసామ్రాజ్య భద్రపీఠము నెక్కి
పాలింప నాసలు పట్టిగాదు
కోటానుకోటలు గూర్చి కుబేరుఁడై
భోగాన నూరేగ బూనిగాదు
కీర్తిప్రతిష్ఠల కేదారికములు
విహరింప దలపుల విప్పగాదు
వజ్రనిర్మిత హర్మ్యవైభవాలల
పూజలు గొను వాంఛ పుట్టగాదు

స్వార్థ మిసుమంతయే లేక పవలు రాత్రి
ఘర్మజలముల జల్లి యఖండ దీక్ష
పంట పండించు రైతు ప్రపంచమునకు
శ్రేయమైనట్టి వసతి నాశించి గాదె

ఎూపుం బిండెల సౌరుబచ్చికలతో భూదేవి నిత్యంబు గ్రొ
త్తవుర్జించి శుభ ప్రమోదమున విద్యాస్వర్ణ వాణి ప్రస్తుక్
ఛాయారూపము నయ జాలు కృషి సౌభాగ్యంబు పెంపొందగా
గ్రోవల్ జూపుకు గ్రొత్తపోసె నాటించి వాహంబు స—

దేశక్షేమముగోరి యెండలకు నెంతేరక్త సౌభాగ్యపుం
బ్రాశస్త్యంబును ధారబోసి పొలమున్ బండించి ముప్పొద్దులన్
ఆశల్ జూపెడి వాండ్రి కన్నమును సమ్యగ్భంగి వడ్డింపగా
సేసల్ జల్లెడి రైతురేండ్ల ప్రాభవ్ జిత్రించు స్తోత్రించుమన్

పరువపు టెడ్లతో బొలము పాకముచేసి ప్రశస్త ధాన్యమున్
గరిసెల నింపగా వలయుగాని తరింపగరాని లేమితో
మురుగుట మేలుగాదని ప్రబోధలుచేసి ప్రమోదభావనన్
బురికొలుపున్ గృషీవలుల పూనినశక్తి రెచ్చగొట్టుచు—

భారతీయార్థిక సమస్య తీరవలయు
కృషి వ్యవసాయ శాఖా ప్రసన్న విధుల
మొదట బలపర్చవలెనన్న పథకమునను
రైతు రాజ్యంబు స్థాపింప గోరించె

రైతుల వృద్ధికై పవలురాతిరి ఆరికలేని శ్రద్ధతో
గ్రామతలమంతటన్ దిరిగి పూనిక దగ్గని నేర్పు పెంపుతో
నూతన సూత్ర గ్రంథముల నూర్లకు వ్రాయుచు కర్షకాళి చే
యూతగ నిల్చి సుస్థిరతరోజ్జ్వల కీర్తిగడించె దిక్కులన్

★

# నిర్మాణ నిపుణుఁడు

అనిసెంబు గాంధిమహాత్ములవలె
భరతదేశ స్వారాజ్య సంప్రాప్తి కొఱకు
పల్లెపల్లెల పట్టణ పట్టణముల
స్థాపనమొనర్చెనభివృద్ధి సంఘములను

ఆంధ్రరాష్ట్రమె గాక యఖిలభారతమును
నలవ నిశ్రద్ధబర్యటనజేసి
మధురగంభీర సమ్యక్ చాతురీమహో
పన్యాసధారాప్రవృత్తి గురిసి
సాంఘిక సద్ధర్మశక్తిలో బొలయించు
విషయమర్మంబుల వెల్లడించి
ఘనతర విఖ్యాతి గార్మిక కర్షక
సంఘంబులెన్నియో సంతరించి

వృద్ధికరమైన వృత్తుల విపులపఱచి
శాంతిసత్యదయా రాజ్యసంప్రదాయ
పద్ధతులనెల్ల బ్రచురింప టుపకుచి
నిగ్గుదేలిన నిర్మాణనిపుణు డవ్యె

ప్రజల కార్యకలాపాల పన్నుగడల
బూని మన్నించనపుడు ప్రభుత్వ భావ
నంబును గ్రహించి యాందోళనంబు రేఁ
ఘనతరంబైన విజయంబు గాంచినావు

935 సంవత్సరములో ప్రజల యభ్యున్నత కార్యంబై గుంటూరుజిల్లా కలెక్టరుగారియొద్దకు రాయబారము వెళ్లి విజయంబు సమకూర్చె

నాగ కోమా రెడ్డి సత్యనారాయణ
మూర్తి మహోధ్వర్యమునను నాంధ్ర
రాష్ట్రపు రైతుల రక్షణయాత్ర గం
జాము మండము నిచ్ఛాపురాన
రంగా మహాత్ముచే ప్రారంభమై పను
నేనువందలమైళ్లు నేగి ప్రజల
మధ్య ప్రబోధంబు మానుగ గావించి
చైతన్యమెంతేని సంతరించి

ఎంతప్రజల హృదయాభీష్టము లను
చెన్నపురి మంత్రి మండలి సన్నిధాన
మందు విన్నప మొనరించి యందుకొనివె
రైతురారేంక్ల భక్తిరాజనముల

1937 సంవత్సరము జూలై 3 తాగీఖున ఆంధ్రరాష్ట్ర రైతు రక్షణ యాత్ర సాగింప ఒడిదె

★

# ఉద్యమకర్త

## మహిళోద్యమము

వినయము సజ్జనత్వము వివేకము తాలిమి శాంతి సత్యవ
ర్తనమున నొరగాంచు పరార్ధ్యము గాని స్వాతంత్ర్య భా
వనమున గాంత లెప్పుడును బైట జరించుట చెల్లదన్న శా
సనము స్మరించె భారతము చండ తరోద్ధ్రత వి[illegible]

హైందవు లొనర్చినట్టి మహాపచార
విధుల నేకము దేవుని పేర నందు
ముదిత వెత జేసినట్టి తప్పిదము గొప్ప
చేటు గల్గించె భారత క్షేమమునకు

కరుణారసాభిమాన కులగౌరవ పౌరుష నీతిశాస్త్ర వి
స్ఫురణల యందు దానగుణ శోభిత శీలములందు కాంత కే
పురుషుల కన్న మిన్నయను పూజిత వాక్యముల వెల్లడించి స
ద్ధరతి సమానభావముల వృద్ధికి బోరె మహాత్ము డాదృతిన్

రాజరామ్ మోహన రాయలు ఘోరమౌ
సహగమనము నాపగ నొకడై
వీరేశలింగము గారి వితంతు వి
వాహాల జేయింప గాటుపడిరి
పఠిత విద్యాసాగర స్వామి స్త్రీ సంఘ
వృద్ధికై సంతత కృషి నొనర్చె
ఉన్నవ దంపతు లుల్ల సత్స్వాంతులై
స్త్రీ వృద్ధి విద్య కాశీస్సు లిడిరి

గౌరవంబున రాచదర్బారులందు
స్వేచ్ఛ వాదింప గలిగిన పెత్తనంపు
మకుటమొసగను శ్రీమజేసమానసీయ
ప్రతిభ గాంచిరి యెందరో ప్రముఖవరులు

తనకు గల యాశయ విధానములన్నిటి భారతావని
వనితల సంఘసంస్కరణ సాధ్యత గొప్పదిగా గ్రహించి పా
వనహృదయారవింద పరిపక్వపరిమళ సౌమనస్య శో
భనమున రంగనాయకుడ వారిత సేవలొనర్పదీక్షగొనెన్

యోషాపద్ధతివృద్ధి జేయుటకునై గోరాముహింమా ప్రజా
రోషప్లావితభావమేరువుల నాక్రోశించి చెండాడి సం
తోషస్ఫూర్తుల గారుగిర్చి జయమెంతో గాంచి చైతన్య స
దూషల్ దాల్చెను మానినీముకుటమాదున్ స్వేచ్ఛారాపాటిగ

అలంకపరిభావిలాసముల సౌమ్యస్ఫూర్తి బుష్పించి యు
త్కమున్ ధైర్యకీటదీధితుల ప్రాశస్త్యంబు శోభించి మా
నస్వాతంత్ర్యకథా విధానముల విన్యాసంబు జర్చించి ర
క్షకుడై స్త్రీలకు గౌరవం బొసగె రంగానీరుమహాస్వాహ్యై

రాజకీయ విషయ ప్రాభవ జ్ఞానంబు
కామినులకు లేని కారణమున
నిద్ది నైచ్యంబు చెరిగి రంగాగారు
చింత జెంది తెదకు పంతమొడ్డి

రత్తమాశీస్సుతో నాంధ్రరాష్ట్రమందు
రాజకీయ శిక్షణ శిబిరంబొకండు

వెలచె శ్రీమతి భారతీదేవి నాయ
కత్వమున రాజ్యలక్ష్మి సెక్రటరి గాగ

భారతనారీమ ణులకు
వీరత్వము గౌరవంబు పేశల కీర్తిన్
పూరించుచు మహోద్యమ
వీరు డున్నై రంగగారు వెలసెను భువిలో

అంతములేని కట్టడుల నల్లిన పూర్వుల మూర్ఖ పద్ధతుల్
నాంతము ధిక్కరించి వికసన్నవధైర్యముతో రజస్వలా
నంతర సద్వివాహముల న్యాయప్రణాళిక లేవనెత్తి యం
తంతట జోరుపోరి విజయంబును గాంచె జగద్ధితంబుగన్

ప్రాయమునందు భర్తలను బాసి ప్రపంచమువంక జూచి చే
సాయము లేక బాష్పజల సాగరవీథుల బాడబాగ్నిచే
గాయముపీడ దగ్ధమగు కాంతల కెల్ల బునర్వివాహముల్
జయ నఖండ యత్నముల జేసి జయించె జగద్ధితంబుగన్

నేడా సేవలు పూవుల
తోడన్ విలసిల్లి దిశల దులదూగుచు గో
రాడుచు దిరుగ దొంగాను
వాడు రథంబును నెక్కె స్తుతిపాత్రముతో

★

# విద్యోద్యమము

ధరణియందున విద్యావిధానమొక్క
ఫక్కనుండక పాలకవర్గమునకు
సనుమతంబగు రీతిగ నమలుపఱచ
బడును భావి శుభముల భావములతోడ

మన దేశంబును హూణభూపతులు సంపాదించి దౌర్జన్య శా
సనతో నేలుచు వారియత్యధిక లాభప్రాప్తికై దాస్య వి
ద్యను నేర్పించుట సప్రయోజక గుణవ్యాపారితన జీవనం
బును సేయంగను మొగ్గె భారతము ముప్పాక్ ఘోరముల్ వాటలన్

ప్రజ్ఞతి నశించి జ్ఞాన సంబంధకథలు
సమయు నెందున నిపుణత్వమమర కుంట
కేవల గుమాస్త పదవులనే వలచుచు
చదువుమర్మంబు వ్యయపర్చసాగినారు

వారు తిరస్కరింప గుణవంద్యుడు రంగయ శాలురందఱన్
జేరి వరించి సమ్మేళను జేస జయంబును గాంచ నెంతయో
ధీరత ప్రోత్సహించి వెనుదీయని ప్రజ్ఞను బొందుపర్చుచున్
బోరె మహోద్యమ ప్రళయ భూమిని గండర గండడై వెసన్

తేరా భారతవీరపుత్ర శుభమూర్తీ రైతురంగాఖ్య
స్వారా దేశ నవీనతత్వ మహతీ జ్ఞానోదయానంద స
త్కార స్వాగత పుష్పహారముల విద్యాదేవి బూజించి యం
తే రాజిల్లు మఖండ వైభవ రసార్ద్రీ భూత చిత్తమ్ముతో

# శాసనసభలయందు చాకచక్యము

ప్రతిభ దులతూగు కాంగ్రెసు పక్షవాది
రైతుకూలీ ప్రజారాజ్య రాజరాజు
పార్లమెంటు మహా రణ ఫల్గుణుండు
వాద చతురుండు రంగయ పండితుండు

సత్యమూర్తి వల్లభపంతు శాస్త్రియు
పన్నగిలిన తదుపరి నాచార్య ప్రతిభ
నందుకొని గల్గు వాడొక్కడైన లేడు
పార్లమెంటున నార్థిక వాదనమున
నంచు టైమ్సు పత్రిక ప్రశంసించె నిలిచి

నవరసయోగ సంభరిత సత్పదోజ్జ్వల భావ నైపుణీ
భవముల సేకరించి ప్రతిభా ప్రతివాదుల నెటిజేసి తే
కువ గెలిపించి మంగళము గూర్తురు దేశపురోభివృద్ధికై
ప్రవిమలశక్తి చాటుపడు వక్తలు గొంకని త్యాగబుద్ధితో

మూడకుమాడ వెక్కగల మాటలతో రసపుష్టి భావ సం
భారముతో ప్రసంగమిడి వైరి విహార రణస్థలాల దు
ర్వారత మాత్రిలో బ్రిణయసంగముగా గయిసేసి రీవిమై
డీరి నృపాలశేఖరుల దిద్దిన రామచులింగరెడ్డి ప్రి
జ్ఞా రమణీయ భావములు చావవు లోకము క్రుంగిపోయినన్.

వీరులన్ మాకొంటని శౌర్య సాగర తరంగా రూఢి జృంభించి దు
ర్భర మేధా ప్రతిపత్తి విప్పి సభలన్ వాదించు నప్పట్ల డా

క్టరు పట్టాభిని గెల్వగా దగిన వక్తల్ భూమిగోళంబులో
మరి యెవ్వారలు లేరు లేరని వచింపన్ జెల్లు మమ్మాటికన్

తన విజ్ఞాన ప్రభావిభాసితము చేతన్ విశ్వవిశ్వంబు నె
ల్లను పుష్పింపగ జేసి తాత్త్విక కథోల్లాస ప్రపూజ్యంపు వి
ద్యను నేర్పించిన లోకమాన్యు డగు రాధాకృష్ణ విద్వాంసు దీ
వసలన్ గొందని సంస్థ లేదొకటి ప్రపంచంబు గాలించినన్

గాంధిటోపి గవర్నరు గద్దెనెక్క
తెలుగు భాషాభిమానంబు కొలత బట్ట
శాసనసభా భవనములు సంతసింప
సాంద్రతర కీర్తి గనె రాఘవేంద్రరావు

ప్రేమ బ్రఖ్యాతిగాంచిన వీరవరుల
యసమ పౌరుషానర్గళ త్యాగబుద్ధి
కెంతయును తీసిపోని భాస్వంతు కీర్తి
శాసన సభల గ్రీడింప సాగినాడు
మంగళమయుండు ఆచార్యరంగబాబు

తాలిమి సత్కృపారస నిధాన పరంపర దాండవించు వా
చాలత గల్గి రైతులకు సాయమొనర్పను సౌఖ్యమైన పం
థాల ప్రభుత్వ సన్నిధి వినమ్రత పెంపున విన్నవించుచున్
మేలొనరింప మేకొనె నమేయుడు రంగయ కార్యశూరుడై

సమువు గల్టవైన పదజాలము బుట్ట బట్టి తేనెలన్
గురియు తలంపు గ్రొంబువ్వుల గుప్పుల గుత్తుల సేకరించి దుం
దుడుకును మాలి పల్కనెడు దోయజ గర్భుని వంటి వారలే
సరసన నిల్వ నాకొనగ జాలక జంకిరి భీతచిత్తులై

అవసరమున్న జట్టములనైన బదాబద జీల్చి రివిమై
సవరణ జేఁ రైతులకు సాయమొనర్ప నుపక్రమించు ద
త్ప్రవిమల వీరగాధలు ప్రపంచ పరీతము నోచు వద్దెసల్
దవుడులు పట్టుచున్న యవి ధన్యులు వీరులు సన్నుతింపగన్

గాంధీమహాత్ము డు కన్నిట నోడ న
వాలైన ముతుక ధో వతి ధరించి
పూర్ణస్వాతంత్ర్యంబు గోకడ దెలుపు నె
ల్లని వలివంపు గుళ్లాయి బెట్ట
పెద్దతనంబును దిద్ది సూచించెడి
లావణ్య ఖద్దరు లాల్చి దొడగి
అనికార చిహ్నంపు టమరిక జా ధింప
పట్టుకండవ వల్లెవాటు వేస

శుద్ధమాధుర్య రసముల సొంపు నిం
అర్ధశాస్త్ర గహర రహస్య విధుల
మెదిపి చర్చించు నెడ శార్లమెంటు భవన
మూగి తత్తరించును జవాబీస గ లేక

అగ్గిన్ బోలిన శత్రుసంహాముల విన్యాసప్రజ్ఞా నైపుణీ
బుగ్గిం జేయ గలట్టి యెత్తిగడలన్ బుట్టించుచున్ బట్టగా
బగ్గాల్ లేని నిరంకుశత్వ కల నా వాఙ్మాధురీ ధుర్యతన్
గగ్గోలెత్తగ జేసె శాసనసభా గర్భంబు మార్మ్రోయగన్

భారత వీర దుర్గములపై విజయధ్వజశౌర్య పుంజముల్
దీరి వెలుంగు నంతకును తేజముతో సమరంబు సల్పి బం

గారము గోడ రక్తమును ఖర్చును బెట్టుచు మార్గదర్శియై
తారసితన్ తెలుంగు ధ్రువతారగ దిక్కులు శోభ జెందగన్

ప్రభవమొంచిన యివ్వాని రాజకీయ
సమరవిజయ సంశోభలు శక్తినింపి
భరత సామ్రాజ్యమున క్రొత్తమెరుగులద్ది
దిద్దితీర్చి యఖండమై తేజరిల్లె

తెలుగు శేముషీయుతనిలో తొలకరించి
మూర్తిగొన్నది కవితా పరిపూతపుణ్య
సములు కనుల బులిపించు సరులతోడ
పూచినవి కమ్మదనపు బహ్వాదుల జిలి

గంగానిర్ఝరి గోలునీతని ప్రసంగధ్యేయసౌభాగ్యమున్
భంగిక్షేశియు రైతురక్షణ కళావ్యాపారసంరంభ స
త్సంగత్యాద్భుతశక్తి విశ్వజన వంద్యంబౌచునిత్యంబులే
భంగుల్ వర్ధిలు మేరు ధీరశుభశంభత్కీర్తిసంప్రాప్తచే

★

# నూతన నిర్మాణములు

అఖండ ప్రతిభా తేజో విరాజితుండై దేశకాలాను గుణ్యంబుగ వర్తించుచు ప్రజోపయోగకరములైన కార్యంబులు ఎన్నింటినో సంకల్పించి సాధించి విజయ మార్జించినాడనుటకు సందియము లేదు

1923 లో అప్పికట్లలో గుంటూరుజిల్లా రైతుసంఘము

1923 లో హరిజన వ్యవసాయ భూముల సంపాదన సంఘము

1925 లో చేనేత పనివారల సంఘము

926-1927 లో ఒంగోలుతాలూకా క్షామనివారణసంఘము

1927 లో విద్యార్థుల గ్రామ పునరుద్ధరణ సంఘము

1927 లో అంతర్జాతీయ స్వాతంత్ర్య సేవకుల కలయి

1928 లో పశుప్రదర్శనాలు మద్రాసు రాష్ట్రపంచాయతీ సంఘము

1928 లో శ్రీ మాగంటి బాపినీడుగారి సహాయంబున నాంధ్ర రాష్ట్ర రైతుసంఘ నిర్మాణము

1929 శ్రీ రెబ్బాప్రగడ మందేశ్వరశర్మగారి సహాయముతో నాంధ్రరాష్ట్ర జమీన్ రైతు సంఘ నిర్మాణము

1931 రైతురక్షణ సంఘ స్థాపనము

1931 లో లండనులో రంగుజాతుల సమ్మేళన స్థాపన

1933 లో రైతాంగ గ్రంధాలయ స్థాపన

934-44 లో రాయలసీమ క్షామనివారణ సంఘము

1926-36 లో ప్రారంభించిన ఆంధ్ర ఆర్థిక ప్రచురణ 7 పుస్త
ముల నింగ్లీషులో ప్రచురించెను వాహినీ పత్రికా స్థాపన

1942 అఖిలభారత సాస్ కాంగ్రెసు స్థాపన

1944 విద్యార్థి కాంగ్రెసు స్థాపన

1945 లో మార్చిలో అఖిలభారత గ్రామీణ ప్రజలసమ్మేళన

# వీరపూజ

దేశౌన్నత్య వినాశ సత్వమున కెంతేస్వాంతమల్లాడి ఆ
వేశోద్భూత పరాక్రమక్రమకళా విద్యున్మయాశేష లక్
రాసుక్ దీర్చిన వీరవర్యుల యఖండత్యాగ కళ్యాణ వి
శ్వాసోద్రిక్తత రాజసేయ దగుస్వేచ్ఛాఘరి శ్లాఘించుమా

స్ఫారబలాభిమాన విపశత్వము సంగర రంగములో
జెరిచి దేశదాస్య విషబీజము ద్రుంచి యశం బొసంగెడిన్
వీరులరక్తపూజల గభీర నిసర్గమహా స్వశౌర్య సం
స్కారముతో విభాగలును జాతి నశింపని శౌర్యవృద్ధితో

భావియుగ ప్రజావాతము ప్రాప్త ప్రాణములొంది ప్రజ్ఞతో
జీవితగాధనం తముజేసి స్వతంత్ర జయానుభూతి సం
భావనగావ్య గర్భముల భానలు వీరులదివ్యగాధ లెం
తేవినుతింపభావ్యముల దీప్తశక్తుల ధారవ యుచున్

ఎ దేశంబు ప్రతాప వీరసుత సింహేంద్రంబులుం జూపు ప్రి
జ్ఞాదాక్షిణ్యత కుబ్బి భక్తిమెయి బూజాగౌరవాధిక్య పు

ప్పావమల్ గానుక పెంపు దెచ్చియిడి ప్రఖ్యాతిన్ ప్రపూజింపదో
ఆ దేశంబు నశించిపోవునను వాక్యంబుల్ నిజంబన్నిటన్

బాలుని వీరగాథలకు స్వాగతమిచ్చిన నాగులేటిలో
దేలి ఘనీభవించి నినదించి విహారము సేయు వాడి ఖ
డ్గాలు భజించు కార్యము పునంబున జెన్నుని కోడిపుంజ రా
గాలకు మేలుకొన్న యది కాంతిలి యాంధ్రము శౌర్యవృష్టితో

ప్రాజ్య వివేకశక్తి పరిపాటి జ్వలించు మహా బ్రిటను సా
మ్రాజ్యపు సార్వభౌమునను మాటల మంత్రము బీటిజేసె యే
వ్యాజ్యము లేక రక్తము వెలార్పక శాంత దివ్య సర్వ సా
సామ్రాజ్యము నందుగో గలిగె మాన్యుడు గాంధి విరాట్ మాత్రలో

ప్రజల శ్రేయోభిలాష సంప్రాప్తి కొఱకు
వినువక శ్రమించు వారంత వీరవరులె
జాతి వృత్తి వృద్ధి వీరజాతి రక్త
బలము పెరువుగ నుపయోగపడట నిజము

వీరాగ్రసరుడై జగంబునకు నావేశంబు సంధించి దు
ర్వార ప్రాభవ శాసన శ్రితుల నాలాపించి సృష్టించుచు—
హాహాకారిగ బోరి రాజలెడి నెహ్రూవంటి జ్ఞానప్రజ్ఞా
వారా — గనమెట్టె దేశచరిత— గాలించి తర్కించి —

భారతదేశ దాస్యముల బద్దల జేయ విదేశమేగి వి
స్ఫారత గోష్ఠహాస్యముల సైన్యము బ్రోగొనరించి వెగ్రితో
వీరులచే బ్రమాణములు వేలకు గైకొని తీవ్రదృష్టితో
బోరె బ్రపంచమూగగను బోసు మహాత్ముడు సంగరంబుతో

అక్షయ్యంబగు శక్తిపుంజముల నాహ్వానించి యుద్రేక దీ
క్షాక్షాత్రంబున భారతీయులకు స్వేచ్ఛాస్వర్గమిప్పింపనై
శిక్షల్ బొం వధింప గా బడి జయశ్రీ గొన్న వీర ప్రభా
కర్షా దక్షతవేడి పొంగులిడు రంగా ధీరుడు గాకృతిన్

విసువంచు నొకనాడు వీరేశలింగము
సంఘ సంస్కరణ ప్రశస్త విధుల
వెదజిందు రఘుపతి వేంకటరత్నము
నాయని సందేశ నవ్య ఫణితి
గొలిపంచు నొకనాడు గురుజాడ జాతీయ
గీతాల గోతాల కెంపు లేరి
బోధించు నొకనాడు పూర్వ సంస్కర్తల
యని వార్యకష్టకావ్యాలగుట్టు

వీరనారీమతల్లుల వీరదృష్టి
విలువ బడి కర్తి తుల దూచి విస్ఫురించు
విజయరణభేరి శ్రుతులశబ్దించిపాడు
ధీరుడై రుద్రుడై శక్తి దీర్చిపోసి

ఆవేశంబును నచ్చు ఘర్ద్ది సభలందత్యగ్రప్రత్యగ్ర సం
భావాతీత మరందమంజుల మహోపన్యాస ధారాఘనీ
ప్రావీణ్య ప్రతిపత్తి గుంభన లసత్ ప్రాభాత సౌజన్య రే
ఖావాల్లభ్యము దేల్చు శ్రోతలు ముగ్ధస్వాంతులై పొంగగన్

స్థిరులై భాస్యదఖండ పౌరుష మహోత్తేజ ప్రభాధుర్య సా
గరముక్ చిమ్మి చరిత్రవాణికి యశ కళ్యాణసౌధంబు సం

బరమొప్పారగ దిద్దితీర్చిన మహాప్రఖ్యాత రాజేంద్రులన్
నిరతంబున్ భజియించి వేడుకొనుచు నెంతే భక్తిపుష్పాలతో

ప్రమదోద్యానము పెంచి ఒ వ్యసను సామ్రాజ్యంబు భోగాల యు
బ్రిముక్కై వ్యర్థముగా వ్యయింపక సదా స్వాతంత్ర్యదీక్షా రణాం
కము బోరాడెడి వీర భారత కథా కళ్యాణితో రోష బీ
ఒము నాటించును గ్డ గ్ట వెనుకంజల్ లేని శౌర్యంబుతో

తెలుగుజోదుల కీర్తి విలసత చరితలన్
ముత్యాలపందిళ్ల బాజసేన
కండకండకు రౌద్ర గాథలు చెమరించు
ఖడ్గాల నెత్తు గఱకుడు
జీర్ణించి పోయిన శిల్పికళా దవి
క్రోశాలు మెఱుపుల గ నుకుదిర్చ
పాషాణతుల్యమై ప్రబలు పెన్పశ్యత
గూకటివ్రేళ్లతో గూలద్రోం

సామరస్య సమత్వ విశ్వాస మహామ
భరతసామ్రాజ్య మొకట బరగువఱకు
నిదుర బోనన్న శపథంబు నిగ్గదన
దే సేవాభిమానుడై దీప్తజెండె

కుమిలిపోయిన పేద కుక్షుల జెలరేగు
నాకలిమంటల కంపలించి
మానిన శల్య సమాధిలో నినదించు
కరుణ గీతంబుల గ్రా ి త్రా ి

బక్కచిక్కిన పేదవారల జగిజంపు
కన్నీటితో మేను కఱగిపోవ
నిజదేశ దాస్యంపు నిట్టూర్పు దుర్గాల
జెలరేగి శౌర్య తంత్రులను మీటి

కవి కుమారుల కన్నీటి కాల్వలంపు
దేశ దారిద్ర్య కథలను దిద్దితీర్చి
ముక్తి గలిగింప రోసంపు మూసయందు
పవలు రాతిరి శ్రమజేయ బాలుపడియె

కలమున జంటితేనియల గార్చి ప్రచండ విపద్దశార్తితో
మలమల మాడు భారత సమాజ విముక్తికై బంతమొడ్డి ది
క్కుల గబళించి రేగిన యకుంఠిత దుస్థితి నాపనెంతయో
దలకొన రక్తవార్నిధుల దాటగని క్షతి రవంత లేకయే

దేశసేవతో నూరిన నాశరేఖ
సహృదయము నాథునిక రాజ్యాంగ సంస్థ
లనెడి గ్రంథంబు వ్రాసి కళ్యాణ శుభము
తోడ గైసేసె దేశ భక్తవరు బెంగ్లి

రైతు రాకేంల్ల కథల పరాభవముల
జూచి మోర్వక కన్నీటి సోన గురిసి
ప్రతిభ రైతాంగ భజనాళి గ్రంథ మొండు
వ్రాసి వీరాంకితము జేసి వాసి గాంచె

క్రాంతి పత్రికాలయము దర్శనము జేసి
అదిరి యిద్దిమా విప్లవ యంత్రగేహ

మా యనుచు బోసు వీరుండమానుషగతి
ప్రశ్న జేసె నాచార్యుని ప్రభ నుతించి

మందేశ్వర వీరాంకిత
మందిరము దెలిచె ననంత మార్గవథత్యా
నందము గొప్పూర్వరు పురీ
సుందరి స స్వాగతంపు స్తోత్రము లోస గన్

వీరారాధన సేయుచు
నూరూరున దిరిగి ప్రజ మహోద్రేకముతో
బోరాడిరెచ్చగొట్టుచు
కరత్వమునచ్చు బోయు దీకొన దీక్షగ

# రైతాంగ విద్యాలయము

వీరుల దేశనాయకుల విప్లవమార్గ విగ్రహంబులన్
దీని భజించుచుండు వెనుదీయక దేశము ప్రేమనిత్యమా
హారమొసంగు రైతుల సహాయ మొకింత దలంచిచూడగా
నేరని భారతంపు ఎవి నీంకి కారణ సూత్రమెట్టిదో

కర్షకుల కష్టసష్టాల గనికరింప
ఆంధ్రహాలిక విద్యాలయం బొకండు
ప్రీతి నిడుబ్రోలు పురిని స్థాపితము జేసె
వివిధ విషయాల మర్మాలు విపులపఱచె

దీని ప్రాముఖ్య విషయ సంగీప్తి గాంచి
మహామ బంజాబు బీహారు మధ్య రాష్ట్ర

ముందు రైతాంగ విద్యాలయాల గొన్ని
ఘనత నెలకొల్పి నారు రంగాను బొగడి

రాజకీయ విద్యా రణరంగమందు
విజయఢంకా నినాదంబు విస్ఫురించు
వీరవరులెల్ల నాచార్య దూరదృష్టి
ఫలిత మేయని వచియింప గాడియగును

# వయోజన విద్య

ప్రజల కష్ట పరిశోధాల బాలశమ్మి
దేశమునకు క్షేమంబు సందిగ్ధపఱచు
మన్నన ప్రభుత్వ దేదీప్యమాన రత్న
ఖచిత సింహాసనమున సంక్రమణ సేయు

మననీయ మహిత చరితుడు
శనివారపు సుబ్బారావు స్థాపించె వయో
జన విద్యావర రాజ్యము
మునుముందు మహాంధ్రదేశ ముఖ్యు ల మెచ్చన్

మీ దట -

కోరి వయోజన విద్యా
సారఘనసారంపు మధుర జలబిందువు లై
భారత దేశీయార్థిక
భారము దొలగింప రంగ పాల్పడె ప్రతిక

వ్యాసముల గద్దర ప
వ్యాసంబులలో ఋషిశాలి కావలి తోడ్తో
దేశమునందాందోళన
జేసెను పాలకులు శ్రద్ధ జేకొని మొగ్గెన్

1922 సంవత్సరములో వయోజన విద్యా సంఘము నొకటి
స్థాపించి అందు దీపకమగు గ్రంథంబుల మూడింటిని సరళ
మధుర శైలిలో రచించెను శ్రీ దేశబంధు అయ్యదేవర కాళేశ్వర
రావుపంతులుగారు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు రాయసం
చంద్రరావుగారు శ్రీ లోకసకొండ సుందరరామయ్యగారు మరికొందరు
మహాపురుషులు వయోజన విద్యా సాధనోపయోగగ్రంథంబుల వ్రాసి
ప్రకటించిరి ఆచార్య రంగాగారు వయోజన విద్యావ్యాప్తికై ప్రధాన
స్థానము వహించి ఎంతో శ్రమించి సేవజేయ నారంభించె వీని
సా. శ్రీమతి వీర భారతీదేవిగారలే

1913 లో స్వగ్రామమందాంధ్ర సారస్వతీ గ్రంథాలయమును
బునరుద్ధరించెను

1930 లో భారతదేశమంత పర్యటన గావించి గ్రంథాల
యాలనుస్థాపించె

923-27లో విద్యార్థులమధ్య సోషలిస్టు అధ్యయనకేంద్రా
లను మద్రాసులోనేగాక ఆంధ్రలో పట్టణంబులందు స్థాపించెను

1933 లో డిశంబరు 23 తేదీన నిడుబ్రోలులో రామానీడు
వయోజన విద్యాలయమును మహాత్మునిచే స్థాపించెను

1934లో ఆంధ్రకైతాంగ విద్యాలయమును స్థాపించెను
వెయ్యిమంది విద్యార్థులకుపైగా పట్టభద్రులనగా తయారుజేసి దేశ
సేవాకార్యసాధనకై బంపెను వీరియందనేకులీ నాటాంధ్రరాష్ట్రంబున

చేరెన్నికగన్న నాయకులుగ విలసిల్లిరి. ఈయన మార్గమవలంబించి కమ్యూనిస్టులు 1937 నుండి తమ విద్యాలయాలనొన్నింటిని స్థాపించిరి.

ఒరిస్సా, పంజాబు, మధ్యరాష్ట్రాలు, బీహారు మొదలగు రాష్ట్రంబులవారాచార్యుని పద్ధతి ననుకరించి, రైతాంగ విద్యాలయాలను స్థాపించిరి.

